**కథ**

అనూష ఆఫీసులో కి అడుగుపెట్టిన అరగంటకే సుధా కర్ నుండి ఫోన్ వచ్చింది.

''నీతో అర్జంట్‌గా మాట్లాడాలి. పర్మిషన్ తీసుకుని మనం ఎప్పుడూ కల్సుకునే చోటుకొచ్చేయి'' అన్నాడు.

''ఇప్పుడా? బోల్డంత పని పెండింగ్ ఉంది. సాయంత్రం ఆఫీసొది లాక వస్తాను''

''అర్జంటని చెప్తే అర్థం కాదా?'' అత గొంతులో చిరాకు.

''ఆఫీసుకొచ్చి రాగానే పర్మిషనడిగితే ఇవ్వట నికి ఈ ఆఫీసు నా బాబుదీ కాదు, నీ బాబు కాదు''

''నేను సీరియస్‌గా మాట్లాడ్తుంటే నీకు నవ్వులాటగా ఉందా?''

రోషంతో ఎర్రబడిన సుధాకర్ మొహం కళ్ళముందు కన్పించి అనూష శబ్దం రాకుండా నవ్వింది.

''సరే. చాలా ముఖ్యమైన విషయం అంటున్నావు కదా. మా ఆఫీసుకే వచ్చేయి. విజి ర్స్‌లాంజ్‌లో మాట్లాడుకుందాం.

''మీ ఆఫీసులో కూచుని చర్చించుకునే క్యా వల్ విషయం కాదది. మనిద్దరి జీవితాలకు సం ధించిన విషయం.''

''నేచురల్లీ! మనం వేరే వాళ్ళ జీవితాల గురి ఎందుకు చర్చించుకుంటాం? మనకంత తీ లేదు. ఆసక్తీలేదు. మనం మనిద్దరి జీవి గురించే మాట్లాడుకుంటాం.''

''అనూ! నేనింత దుఃఖంలో ఉండి మ డ్తుంటే నీకలా సరదాగా మాట్లాడటానికి సెలా ఒప్పుతుందీ? అసలు నువ్వు నన్ను ని ప్రేమించావా అన్న అనుమానం వస్తూ ఉంట ది చాలాసార్లు''

''నువ్వెంత నిజమో, నేనెంత నిజమో, కు నీమీది ప్రేమ కూడా అంతే నిజం'' తనూ, ధా కర్ ప్రేమించుకుంటున్నారనీ, త్వరలో ళ్ళి కూడా చేసుకుంటారనీ ఆఫీసులో దాదాపు ందర రికీ తెల్సినా ప్రేమ అనే పదం ఎవ్వరికీ విన్పడ ంత మెల్లగా పలికింది అనూష.

''నీకిలా ఫోన్‌లో సంభాషణ బావుం టా కానీ, నాకు మాత్రం పరమ అసహనంగా ది. నువ్వు మరో పావుగంటలో వచ్చేయి. నేను రు చూస్తూ ఉంటాను. పర్మిషన్ ఇవ్వకపోతే సె ప్రప డేసి వచ్చేయ్'' ఫోన్ డిస్కనెక్ట్ అయింది.

అనూష ఆటో చేసుకుని ఇందిరా పార్కు చేరు కుంది. తామిద్దరూ కూచుని మాట్లా కునే తంగేడు చెట్టుని సమీపించేటప్పటికే ఆమె సం సుధాకర్ అక్కడ నిరీక్షిస్తున్నాడు.

''ఇంతాలస్యం చేశావేమిటి? ఒంటరిగా కూచున్న నాకు ఆలోచనల్తో తల పగిలిపోతుందే మోననిపించింది''

# సంజీవిని

''హాయిగా ఆలోచనల్ని తోడుంచుకుని ఒంట రిగా కూచున్నానని అబద్ధాలాడ్తావేం? అయినా నాకేమీ రెక్కల్లు లేవు. నువ్వు రా అంటూ ఆర్డర్ జారీ చేయగానే ఎగురుకుంటూ రావడానికి.''

''సర్లే..సర్లే..మొదట కూచో..నీతో చాలా విషయాలు మాట్లాడాలి''

''నువ్వు ఎదురుచూపుల్లోనే కరిగిపోతావేమో నని భయమేసి క్యాంటీన్లో ఏమీ కొనుక్కోకుండా వచ్చా. నాకు తోడు రావా? వెళ్ళి ఐస్ క్రీం తెచ్చు కుందాం.''

సుధాకర్ కోపంగా చూశాడు. ''నేను పని పాటా లేక టైం పాస్‌కి గప్పాలు కొట్టటానికి రాలేదు. నీతో చాలా సీరియస్ విషయం చెప్పటానికొ చ్చాను''

అనూష అల్లరిగా నవ్వుతూ ''కొంపదీసి ఇన్నాళ్ళూ ప్రేమించిందంతా నటన- ఫ్రెండ్స్ పందెం కడితే అలా నాటకమాడాల్సి వచ్చింది. నన్ను క్షమించు అంటావా బోల్డు తెలుగు సినిమా ల్లోలా'' అంది.

''ప్లీజ్ అనూ!'' అన్నాడతను తల పట్టు కుంటూ.

''ఓవర్‌యాక్షన్ చాల్లే. విషయం ఎంత సీరియ స్సైనా ఐస్‌క్రీం తింటూ వినకూడదని రూలేమ్స్కై నా ఉందా?''

సుధాకర్ స్ప్రింగ్‌లా లేచి ''సరే పద'' అన్నాడు కోపాన్ని కంట్రోల్ చేసుకుంటూ.

''హమ్మో! బెదరగొట్టావు కదా. అంత విసు రుగా లేస్తే కొడ్తావనుకుని భయపడ్డా'' అనూష కళ్ళని విశాలంగా చేసి, గుండెల మీద చేతులుంచు కుంటూ అంది.

చాకోబార్ కొనుక్కుని తిరిగి వచ్చాక చెట్టు బోదెనానుకుని కూచుంటూ ''ఇప్పుడు నీకు పర్మిషనిచ్చా. చెప్పుకో ఏం చెప్పుకుంటావో'' అంది.

''నిన్న రాత్రి మన ప్రేమ గురించి అమ్మా నాన్నకు చెప్పాను''

''వెరీ గుడ్! నెలరోజుల్నించి నానుస్తున్నావ్‌గా. నిన్నటికి నీకు ధైర్యం చిక్కబట్టిందన్నమాట.''

''వాళ్ళ రెస్పాన్స్ ఏమిటని అడగవేం? చాలా గొడవ జరిగింది. మన కులంకాని అమ్మాయిని చేసుకోడానికిససేమిరా వీల్లేదన్నారు. మరలా ప్రేమా గీమా అంటే కాళ్ళు విరగ్గొడతామ న్నారు''

అనూష మాట్లాడకపోవడం చూసి, ''నీకు చాలా బాధగా ఉంది కదూ అనూ! నేను రాత్రంతా ఎలా బాధపడ్డానో తెలుసా? అన్నం తినలేదు. కంటిమీద కునుకు లేదు. మనసుకు శాంతి లేదు''

''నాకేం బాధగా లేదు''

''అదేమిటీ? మన పెళ్ళికి నా వాళ్ళు ఒప్పుకోవా లని నీవు కోరుకోలేదా?''

''ఎందుకు కోరుకోనూ- కానీ మీ వాళ్ళు ఖచ్చి తంగా ఒప్పుకోరని నాకు తెలుసు. నేను వూహిం చిందే కాబట్టి నాకేమీ బాధగా లేదు. అయినా మన వయసువాళ్ళు ప్రేమించుకోవడం ఎంత సహ జమో, పెద్దవాళ్ళు వాటిని కాదనటం కూడా అంతే సహజం. నేను మానసికంగా ఎప్పుడో ప్రిపేరయి వున్నా.''

''మరి మన పెళ్ళి''

''చేసుకుందాం. పెళ్ళికి కావాల్సింది మనిద్దరి అంగీకారం. పెద్దవాళ్ళ ఆశీస్సులు ఉండాలని కోరు కున్నాం తప్ప వాళ్ళ అంగీకారం లేనంత మాత్రాన మనకొచ్చే నష్టం ఏమీలేదు. నీకూ ఉద్యోగముంది. నాకూ ఉంది. ఆర్థికంగా ఏ సమస్యా లేదు. మనిద్ద రికీ ఒకరంటే మరొకరికి వల్లమాలినంత ప్రేముంది. జీవితం హాయిగా గడిపేయటానికి ఈ రెండూ చాలనుకుంటాను.''

''ప్లీజ్ అనూ! వైడోంట్ యూ అండర్‌స్టాండ్? మా అమ్మా నాన్నా ఒప్పుకోకుండా మన పెళ్ళి జర గదు''

''ఎందుకని?''

''మా అమ్మంటే నాకు చాలా ఇష్టమని నీకెన్నో సార్లు చెప్పాను గుర్తుందా?''

''అమ్మను ప్రేమించగలవాడే భార్యనూ ప్రేమి స్తాడనే నమ్మకంతోనే కదా నేను లవ్‌లో పడిందీ?''

''మా అమ్మకు నేనంటే ప్రాణం''

''మరి నేనంటే?''

''నువ్వన్నా కూడా ప్రాణమే. అదే దా నా సమస్య. అడకత్తెరలో పోకచెక్కలా ఉం నా పరిస్థితి. ముందు నుయ్యి-వెనుక గొయ్యి.

''ఇంతకీ ఎవరు నుయ్యి? ఎవరు గొ య్యి?''

''అనూ! బీ సీరియస్?''

''ఓకే. మన పెళ్ళికి అబ్జెక్షన్ కులాలు రు కావటమేనా?''


''అదొక్కటే కాకపోవచ్చు. నిన్ను చే కుంటే నా పెళ్ళి ద్వారా వచ్చే లక్షల కట్నం న పోవాల్సి వస్తుందన్న కారణం కూడాననుకుంటా. వే అసలైన కారణం కావచ్చు.''

''మొదట మనం పెళ్ళి చేసుకు ాం. మెల్లగా వాళ్ళే సమాధానపడ్తారు''

''తనమాట కాదని నిన్ను చేసుకుం మా అమ్మ వురేసుకుని చచ్చిపోతానంది.''

''మీ అమ్మ చాలా సహజంగా స్పం స్తున్నారు. మన చిన్నప్పటినుండీ అదే రొటీన్ డైలాగ్ వింటూ వస్తున్నాం. అవన్నీ ఉత్తుత్త బెదిరింపులే. కొద్దిగా ఓపిక పట్టు. అన్నీ సర్దుకుంటాయి.''

''మా అమ్మ గురించి నీకు తెలియదు. చాలా మొండిమనిషి. అవ కున్నది సాధించేవరకూ నిద్రపోదు. చెప్పింద ి చేసి తీర్తుంది.''




''సరే. మరిప్పుడేం చేద్దామంటావు?'

''అది అర్థంకాకేకదా నీ దగ్గరకు ుగెత్తుకుంటూ వచ్చాను''

''ఇంకొన్ని నెలలు ఆగుదాం. నేను కు ా మా ఇంట్లో చెప్పి చూస్తాను. వాళ్ళు ఒప్పుకు ారన్న ఆశతో మాత్రం కాదు. అలా ఆశపడటం ల్లి అనవసరమైన మనస్తాపం తప్ప మరో ప్రయ ోజనం ఉండదు. మన చదువుమనకు నేర్పిన సం స్కారం ఉందిగా. తల్లిదండ్రులకు ముందుగా ప్పటం మన బాధ్యత. అందుకే చెప్పాలనుకుంటు . ఈ లోపల నువ్వు మీ అమ్మని కన్విన్స్ చేయి'

''లాభం లేదు అనూ. నెలలు కాదు క సంవత్సరాలాగినా మా అమ్మ తన అభిప్రాయం ార్చుకోదు''

''నాకు మీ అమ్మ పట్టుదల ిరించి వింటుంటే ముచ్చటేస్తుంది. మరి ఆమెక పుట్టిన కొడుకులో ఆ పట్టుదల ఏమైంది? వాళ్ళ మొండితనానికి మన జీవితాలు బలికాకూడదని కన్పించటం లేదా? మనం ఎందుకు మన ఆశల్ని, మన కోరికల్ని చంపుకోవాలి? మన మీద మన తల్లిదండ్రులకున్న ప్రేమే నిజమైతే ఇలా మన జీవితాల్తో ఆడుకోరు. వాళ్ళ పట్టుదలల్ని మన సుఖ సంతోషాల కోసం త్యాగం చేస్తారు''

సుధాకర్ కొన్ని నిముషాలు మౌనంగా- అనంతమైన వేదన అనుభవిస్తూ కూచున్నాడు.

అనూషకి చప్పున అతనంటే జాలేసింది. పసిపిల్లాడిలా అతన్ని ఒడిచేర్చి బుజ్జగించాలనిపించింది.

''జుట్టుపీక్కుని ఆలోచించేంత జటిల సమస్య కాదిది సుధాకర్! మన పెళ్ళి మీ అమ్మకు ఇష్టం లేదు. రైట్! మనకు మిగిలిన దారులేమిటి? ఒకటి: పెద్దల మాట కాదని పెళ్ళి చేసుకోవటం. నీకంత ధైర్యముంటే చెప్పు. ఈ క్షణం నీతో వచ్చేయడానికి నేను రెడీ. మీ అమ్మ వురేసుకుంటుందేమోనని నీ భయం. కాబట్టి నీకిది నచ్చదు. రెండు: కొన్నిరోజులు ఓపిక పట్టి మెల్లగా మీ అమ్మని ఒప్పించాక పెళ్ళి చేసుకోవటం. మీ అమ్మ మారే రకం కాదని చెప్తున్నావు కాబట్టి ఇదీ మనకు వర్కవుట్ కాదు. మూడు: మీ అమ్మ చెప్పిన సంబంధం చేసుకో. నువ్వు సుఖంగా వుండు. నాకిది బాధ కలిగించినా నీమీది ప్రేమసాక్షిగా నీ సంతోషం కోసం భరిస్తాను''

సలీం

''అనూ! అసలే గాయపడిన గుండె. దాన్నింకా ముక్కలుగా కోయకు. నాకు నువ్వూ కావాలి. మా అమ్మా కావాలి. ఎట్టి పరిస్థితుల్లో కూడా మీ ఇద్దరిలో ఏ ఒక్కరినీ వదులుకోడానికి సిద్ధంగా లేను.''

''నేను చెప్పిన మార్గాలు నీకు నచ్చటం లేదాయె. మరి దీనికి పరిష్కారం ఏమిటి?''

''నేను రాత్రంతా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాను''

''ఏమిటది?''

''నా చావే దీనికి పరిష్కారం. అనూ! నాకు బతకాలని లేదు. నేను చచ్చిపోతాను''

ఎటువంటి పరిస్థితుల్లోనయినా నిబ్బరంగా ఉండగలిగిన అనూష కూడా ఆ మాటలకు కలవరపడింది. సుధాకర్ నుండి అటువంటి సమాధానం వూహించని ఆమెకు ఆ షాక్ నుండి తేరుకోడానికి కొన్ని నిముషాలు పట్టింది.

అనూష తన్ను తాను కంట్రోల్ చేసుకుంది.

''ఎంత పిరికివాడిలా మాట్లాడావు సుధా! చావు ఏ సమస్యకూ పరిష్కారం కాదు. అది పలాయనం. సమస్యని ఎదుర్కొనే ధైర్యం లేక వెన్నుచూపి పారిపోవటం'' అంది అతన్ని అనునయించే ధోరణిలో.

''కాదు. చావాలంటేనే చాలా ధైర్యం అవసరం. అందరూ ఆత్మహత్యలు చేసుకోలేరు. తమ చేతుల్తో తమ ప్రాణాలు తీసుకోడానికి సహజంగానే మనసొప్పదు. వాళ్ళదే పిరికితనం. ప్రాణాల్ని తృణప్రాయంలా త్యాగం చేసేవాళ్ళందరూ గొప్పవాళ్ళు.''

''ప్రాణాల్ని దేశ రక్షణకోసమో- ప్రజల సౌభాగ్యం కోసమో అర్పిస్తే దాన్ని త్యాగమంటారు. నీలా ప్రేమకోసమనో..పెళ్ళి కొప్పుకోవటం లేదనే సిల్లీ కారణం చెప్పి ప్రాణాలు తీసుకోవటాన్ని మూర్ఖత్వమంటారు.''

''దీన్నిబట్టే అర్థమవుతోంది. నేను ని న ్ ్న


## ఈషా ప్రేమలు

**తనకింతవరకూ ఎవరూ ఐలవ్‌యూ అని చెప్పే ని తెగ బాధపడుతోంది ఈషా డియోల్. (నమ్మడం, నమ్మకపోవడం ఇష్టం) 'మగాళ్లు ధైర్యంగా ఉండాలి గానీ, మరీ పిరికిగొడ్డుల్లా ఉంటే ఎలా?' అంటోంది. 'నా చిన్నప్పుడే నయం. ఓ అబ్బాయి రెండో తరగ లో 'ఐ లవ్ యూ' చెప్పాడు. ఆపాటి జ్ఞానం ఇప్పటి మగాళ్లకు లేదు... అందామె. ఎవరికైనా ధైర్యం ఉంటే ట్రై చేయండి మరి.**

**-ప్రియ**

ప్రేమించినంత గాఢంగా ను నన్ను ప్రేమించలేదని. నువ్వు లేని బ్రతు నాకొద్దు. కాబట్టే చచ్చిపోవాలనుకుంటున్నా. నే లేకున్నా నువ్వు బ్రతగ్గలవు కాబట్టే నా నిర్ణయా నువ్వు సమర్ధించటం లేదు.''

అతని అభిప్రాయానికి నవ్వాలో, ఏడ్వా అర్థం కాలేదు అనూషకి. ''పిచ్చిగా మాట్లాడ ఎంత గొప్పగా ప్రేమించుకున్నారనే దానికి చచ్చి వటం కొలబద్ద కాదు. మన వయసు యు యువకులకున్న సమస్య చెప్పనా- సాహిత్యం, మాలు ఎంతగా పక్కదోవ పట్టిస్తున్నాయో అ చేసుకోకపోవటం. మనమంతా ఒక మాస్ హి యాకి లోనవుతున్నాం. ప్రేమికుల ఆత్మహత్య గ్లామరైజ్ చేసి ఈ మీడియా మన మనసు హిప్నాటిక్ ట్రాన్స్‌లోకి తీసుకెళ్తోంది. ప్రేమించిన పార్వతిని తన పిరికితనంతో పెళ్ళి కోలేకపోయినా దేవదాసు తాగి తాగి చచ్చి అతన్ని హీరోలా చూస్తున్నాం. సినిమా చి హీరో హీరోయిన్లు ఒకర్ని ఒకరు అల్లుకుని లో లోకి దూకి చచ్చిపోతే దాన్ని హిట్ చేస్తున్నా సుధా! మనం చదువుకున్న వాళ్ళం. ఎటువ ప్రతికూల పరిస్థితుల్లో కూడా మన విజ్ఞ



కోల్పోకూడదు''

''మరి మన సమస్యకు పరిష్కారం చెప్పు. మరొకర్ని పెళ్ళి చేసుకోవటం. ప్రేమించిన వాళ్ళని మర్చిపోవటం లాంటి చెత్త సలహాలు కాకుండా సరియైన మార్గం చూపించు''

''సరే- నన్ను కొద్దిగా ఆలోచించనీ. తొందరపడకు. తప్పకుండా ఏదో ఒక పరిష్కారం దొరక్కపోదు. మన మేధస్సుకి పదును పెడ్తే కొత్త కొత్త కోణాల్లో సమాధానాలు స్ఫురించవచ్చు. మనమెప్పుడూ తప్పుడుమార్గంలో ఆలోచించడం వల్లే దారులు మూసుకుపోయిన భ్రమకు లోనవుతున్నామనుకుంటా. నాకు కొంత వ్యవధినివ్వు. అప్పటివరకూ పిచ్చిపిచ్చి ఆలోచనలు మాని ప్రశాంతంగా ఉండు''

అనూష వీడ్కోలు తీసుకునే ముందు ఏ అఘాయిత్యమూ తలపెట్టనని అతని చేత ప్రమాణం చేయించుకుంది.

తిరిగి ఆఫీసుకెళ్ళాలనిపించలేదు. బస్సెక్కి ఇంటికెళ్ళింది. కొద్దిగా తలనొప్పి. అవిశ్రాంతంగా ముసురుకుంటున్న ఆలోచనలు. సుధాకర్ ఎమోషనల్‌గా ప్రవర్తిస్తాడు. అదే అతనితో సమస్య. అసలు ప్రేమలో పడిన ప్రతివ్యక్తీ కొద్దో గొప్పో ఎమోషనల్‌గా ఉంటాడేమో.... తను కాలేజీలో చదువుకునే రోజుల్లో తన క్లాసులో చదివే రవి, కిరణ్మయి ప్రేమించుకున్నారు. పెద్దలు మందలించారని, వాళ్ళ ప్రేమకు అభ్యంతరం తెల్పారని కినుక వహించి, వాళ్ళది అమరప్రేమ అని నిరూపించటం కోసం ఇద్దరూ కౌగిలించుకుని బావిలోకి దూకారు. ఊరంతా పెద్ద వూరేగింపు. కాలేజీలో ఎవరినోటవిన్నా వాళ్ళ అమర ప్రేమ గురించి అబ్బురంగా మాట్లాడుకోటమే. ఒక్కరైనా అయ్యో నిష్కారణంగా చచ్చిపోయారే అని ఆలోచించలేదు. వాళ్ళిద్దరూ చనిపోయి తమ కాలేజీలో ఆదర్శ ప్రేమికుల్లా బతికిపోయారు. ఎంతటి విషాదం! ఎంతటి అవగాహనా రాహిత్యం!

రాత్రి పన్నెండు దాటినా ఆమెకు నిద్రపట్టలేదు. యూత్‌కి సరియైన పథనిర్దేశం చేయగల వ్యక్తులుగానీ, సంస్థలుగానీ కొరవడటం అసలైన ట్రాజడీ అన్పించింది. యువతీ యువకుల మానసిక దౌర్బల్యాలని సొమ్ము చేసుకుంటున్న మీడియాని కంట్రోల్ చేయలేని ప్రభుత్వం నిజమైన దోషి అనుకుంది. తమ పిల్లలకి తిండీ, దుస్తులు, చదువు ఇవ్వగలిగితే చాలు వాళ్ళు సంపూర్ణంగా ఎదుగుతారనే అపోహలో వాళ్ళ మానసిక ఎదుగుదలని పట్టించుకోని తల్లిదండ్రులు కూడా దోషులేననిపించింది.

బాల్కనీలోకొచ్చి నిలబడింది. వెన్నెల ఉదారంగా జారి బాల్కనీలో కుప్పలా పడి ఉంది. ఆమెకు వెన్నెలంటే ప్రాణం. గంటలు గంటలు వెన్నెట్లో తడుస్తూ గడపగలదు. కానీ ఇప్పుడదే వెన్నెల మండుతున్నట్లనిపించింది. సుధాకర్ ఎలా ఉన్నాడో? ఏం చేస్తున్నాడో?

మరలా లోపలికెళ్ళి తలుపేసుకుంది. సుధాకర్ తల్లిదండ్రులకు తన కులం కాకుండా కట్నం ఇవ్వలేకపోవటమే అసలైన పట్టింపులా అన్పిస్తోంది. ఆమెకు రిటైరైన నాన్న గుర్తొచ్చాడు. తనకున్న ముగ్గురు కూతుళ్ళలో ఇద్దరికి కట్నకానుకల్తో పెళ్ళిళ్ళు చేయటంలోనే కూడబెట్టిందంతా హరించుకుపోయి, ఈ ఇల్లూ దానిమీద బోల్డంత అప్పూ మిగిలాయి.

తలుపెవరో మెల్లగా తట్టినట్లనిపించింది. భ్రమేమోననుకుంది. కాదు. నిజంగానే తలుపు దగ్గర ఎవరో ఉన్నారు. ''ఎవరూ?'' పెద్దగా అరిచింది.

''అనూ! నేను. తలుపు తెరు'' అది సుధాకర్ గొంతు.

ఆశ్చర్యంతో తలుపు తెరిచింది. ఎదురుగా సుధాకర్. అతని చేతిలో చిన్న ప్లాస్టిక్ సంచి.

''ఇంతర్ధరాత్రి ఏమిటిలా వచ్చావు? గేట్‌కి తాళం వేసి ఉందికదా లోపలికి ఎలా రాగలిగావు?''

సుధాకర్ బలహీనంగా నవ్వాడు. అ మలో దుఃఖఛాయలే ఎక్కువ కన్పించాయి.

''నాకు ధైర్యం లేదన్నావుగా- ఇలా ఒ రాత్రి గోడదూకి ప్రియురాలి గదిలోకి రావడాని చాలా ధైర్యం ఉండాలి కదూ. ఇప్పటికైనా ఒప్పుకు బావా నాలో పిరికితనం లేదని'' అన్నాడు.

ఈ మగవాళ్ళకెప్పుడు అర్థమౌతుందో ధైర్య సాహసాలంటే ఇలా ఆడపిల్ల గదిలోకి ంగచా టుగా రావడమో- నలుగురిలో ఆడపిల్లని అల్లరి చేయడమో-జడలో పూలు లాగటమో- మీద వేగంగా వెళ్తూ అమ్మాయిల్ని హడలెత్తిం మో అనుకుంటారు. అది రౌడీయిజమని ళ్ళకి తెలీదు. దాన్నే హీరోయిజమని నొక్కి చెప్పే ల్యు లాయిడ్ ప్రమాణాలు కోకొల్లలు కాబట్టి ధైర్య మంటే జీవితాన్ని ఎదుర్కోవటమని- లేదు రైవా తొణక్కుండా పోరాడటమనీ-సవ స్యల్ని చూసి బెదరకుండా పరిష్కారాలు సాధించ మనీ చెప్పేలేమకుంది.

అది సరియైన సమయం కాదనుకుని లోప లికి రా'' అంది.

సుధాకర్ కుర్చీలో కూచుంటూ '' నూ! మనకోసం ఏం తెచ్చానో చూడు'' అన్నా తన చేతిలోని ప్లాస్టిక్ బ్యాగ్ మంచం మీద పెడ్తూ అతని స్వరంలో లోతైన ఉదాసీనత.

కుతూహలంగా బ్యాగ్‌లోకి చూసింది. ందు కూల్‌డ్రింక్ బాటిళ్ళూ, ఒక నువాక్రాన్ బ్బా ఉన్నాయి.

''మనం కోసం విషం తెచ్చాను నూ! మొదట నేనొక్కడినే చచ్చిపోవాలనుకున్నా కానీ జీవితమంతా నీ తోడు కావాలని ఎలా రుకు న్నానో, అలానే చావులో కూడా నాతోపాటే వ్వా ఉండాలని ఇక్కడికొచ్చాను. మనిద్దరం కలిసి ఆత్మ హత్య చేసుకుందాం అనూ'' అన్నాడతను ఉద్వే గంగా.కొన్ని సెకన్లు అనూష అచేతనురాలిగా ండి పోయింది.''సరే సుధా! కానీ నాకో వి యం చెప్పు. మనం ఎందుకు చచ్చిపోవాలి?'' ంది తనని తాను కూడదీసుకుంటూ.

''మన ప్రేమ కోసం''

''నీవు ప్రేమామృతమనే పదం వినలేదా? ప్రేమ చాలా గొప్పది. అది అమృతంతో సమానం. చావబోతున్న వాళ్ళని కూడా పునరుజ్జీవింపచేసే శక్తి దానికుంది. అది సంజీవిని. మనలో ప్రాణశక్తిని పూరు తుంది. అది మనల్ని బ్రతికిస్తుంది కా చంపదు. చావటం కోసమేనా ప్రేమించ నేది? ప్రేమకు పర్యవసానం చావు కాకూ ను. అది మనలో జీవితేచ్ఛని పెంపొందించాలి'' ంది.

''చూశావా- చావనేటప్పటికి భయపడి క్ర్ ఇస్తున్నావు. నీవు పిరికిదానివి. నీకు నామీద నిజం గానే ప్రేమవుంటే వాదించకుండా నువాక్రాన్ కూల్ డ్రింక్‌లో కలిపి తాగెయ్'' సుధాకర్‌లో అసహనం.

''నాకు నీమీద ప్రేముంది. ప్రేమంటే ఏమిటో స్పష్టమైన అవగాహనా ఉంది. ఇంత చిన్న విషయా నికి అంతం చేసుకునేంత తుచ్ఛమైంది కాదు జీవితం.''

''మన ప్రేమ చిన్న విషయమా? మన పెళ్ళికి అవరోధం ఉండటం చిన్న విషయమా? మన పెళ్ళి ఎప్పటికీ కాదేమోనన్న దిగులు చిన్న విష యమా?''

''జీవితం చాలా విస్తృతమైంది. అందులో ఈ ప్రేమా, పెళ్ళి,పిల్లలు చిన్న చిన్న భాగాలు మాత్రమే. అయినా మన పెళ్ళి ఎప్పటికీ కాదని ఎలా చెప్పగలవు? ఆశావహ దృక్పథం మన యువత ఎందుకు కోల్పోతుంది? ఒన్ డే హార్స్ మే ప్లేయ్ అనే మాట నీవు వినే ఉంటావు. మన పెళ్ళికి మీ అమ్మ ఒప్పుకోకపోతే ఒప్పుకునే వరకూ నేను నీకోసం ఎదురుచూస్తాను. మన పెళ్ళిని ఆపగలరు కానీ మన ప్రేమని ఆపలేరుగా? ఆర్యూ నాట్ హోప్ ఎబౌటిట్? మనం మన పాజిటివ్ విషయాల్ని మర్చిపోయి ఎప్పుడూ చీకటివైపే చూస్తూ ఉంటే మనకు జీవితమంతా చీకటిలానే కన్పిస్తుంది. ఒక్క సారి వెనక్కి తిరిగి చూడు. వెలుతురు రాశులు రాశులుగా కన్పిస్తుంది.''

''సరే- నువ్వు చావుకు భయపడుతున్నావుగా- నిన్ను బలవంత పెట్టను. నేను మాత్రం బ్రతకను. చచ్చిపో తాను'' సుధాకర్ ముందుకు వంగి నువాక్రాన్ డబ్బా అందు కున్నాడు.''బతికుంటే నేనెప్ప టికైనా నీకు దక్కుతాననే ఆశ ఉంటుంది. చనిపోతే ఏం ఉంటుంది?''

''మనిద్దరి పెళ్ళి జరుగుతుందన్న ఆశ నాకు లేదు''''పెళ్ళి కాకపోతేనేం ప్రేమలేదూ మనం హాయిగా బతికేయడానికి? అయినా పెళ్ళి కాదని ఎందుకనుకుంటావు? నీవు నేనూ చనిపోతే తల్లి దండ్రులు సంతోషపడ్తారనుకున్నావా? వాళ్ళకెంత గుండెకోతో ఆలోచించావా? మనల్ని కనీ, పెంచి, పెద్ద చేసినందుకు మనం వాళ్ళకు విధించే శిక్ష కాదా ఇది? నీవిలా ఆత్మహత్య చేసుకోవాలనుకున్నానని ఒక్కసారి మీ అమ్మకు చెప్పి చూడు. ఆ తల్లి హృదయం ఎంత తల్లడిల్లుతుందో నీకర్థమవు తుంది?''


ఆ మాటలు సుధాకర్ మీద బాగా పనిచే శాయి. తనంటే అమ్మకెంత ప్రాణం? తను చచ్చి పోతే అమ్మ తట్టుకోగలదా?

''మరి నేనేం చేయాలి?'' అన్నాడు. అతని కంతా అయోమయంగా అన్పిస్తోందిప్పుడు.

''ఇలాంటి పిచ్చి ఆలోచనలు మానేయి. నిదా నంగా వ్యవహరించు. మీ అమ్మ తప్పకుండా మార్తారు. గాలి తాకిడికి రాళ్ళు కూడా కరుగుతా యన్న నిజం నీకు తెలుసా? ఎటొచ్చీ నిరంతరా యంగా గాలి ఆ రాతిని ఒరిపిడికి గురిచేస్తూనే ఉంటుంది. అదే దాని విజయ రహస్యం. నీవూ ప్రయత్నించు. ఈ ప్రయత్నంలో నా సహకారం నీకెప్పుడూ ఉంటుంది.''

## సెక్సీయస్ట్ పర్సన్

**'సెక్సీయస్ట్ పర్సన్ ఇన్ ఆసియా' షారూఖ్‌కి ఆ బిరుదు చాలదట. 'సెక్సీయస్ట్ పర్సన్ ఇన్ ది వరల్డ్' కావాలని ఉందట. మరి అలా అనిపిం చుకోవాలంటే ఏం చెయ్యాలో...ఏమిటో...అని తెగ ఆలోచిస్తున్నాడట. ఏం చెయ్యాలో ఆయనకే అర్థం కాకపోతే ఇక మనకేం అర్థమవుతుంది? బదాయి కాకుంటే తెలీదా ఏమిటి?** -ప్రియ



సుధాకర్ మంత్రముగ్ధుడిలా కదిలాడు. అప్పుడే తెలతెలవారుతోంది. అతనికిప్పుడు తను వెళ్తున్న దారి స్పష్టంగా కన్పిస్తోంది. నువాక్రాన్ డబ్బాని చెత్తకుండీలోకి విసిరేశాడు. కూల్ డ్రింక్ బాటిల్ మూత తెరిచి గటగటా తాగాడు. శరీరంలోకి కొత్త ఉత్సాహం ప్రవేశిం చినట్లనిపించింది.

ఎంతకష్టమైనా సరే అమ్మని పెళ్ళికి ఒప్పిం చాలనుకున్నాడు. అప్పటికీ ఒప్పుకోకపోతే ప్రత్యామ్నాయ మార్గమేమిటో అతను బలంగా నిర్ణయించుకున్నాడు.

తన ఇంట్లోకి అడుగుపెడ్తున్న సుధాకర్ వెల్తురు చిమ్ముతోన్న నిలువెత్తు ఆశలా ఉన్నాడు.